
# బచ్‌పన్ గాయబైతే..

కవర్ స్టోరీ



నానాటికీ మానవత్వం కనుమరుగైపోతున్నదని తెగ బాధపడుతున్నాం.
మంచితనం చిరునామా గల్లంతు అవుతున్నదని ఆరాటపడుతున్నాం. మరి బాల్యం సంగతేంటి?.
ఒకప్పుడు బాల్యమంటే బంగారు జ్ఞాపకాలు, ఆటపాటలు, విలువల పాఠాలు, బంధాలకు పునాది,
నేటి బాల్యం 'సెల్'లో బందీగా మిగిలింది. పక్షులు ఎగిరిపోయిన గూడులా బోసిగా నిలిచింది. దాని పర్యవసానం
ఏంటో చూస్తూనే ఉన్నాం. బాల్య జ్ఞాపకాలు, అనుభవాలు వ్యక్తుల మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతాయి.
అవి కరువు కావడంతోనే నేటి సమాజంలో పిల్లల నుంచి పెద్దల వరకు మానసిక ఆరోగ్య సమస్యలు,
అవలక్షణాలు పెరిగిపోతున్నాయి. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశాలు ఉన్నాయి.
ఈ నేపథ్యంలో పిల్లలు బాగుండాలన్నా, కుటుంబం బాగుండాలన్నా, సమాజం బాగుపడాలన్నా..
మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు 'పదండి ముందుకు.. పదండి తోసుకు'
మాదిరిగా బంగారు బాల్యాన్ని తేవడానికి అందరం వెనక్కి వెళ్లాల్సిన అవసరం ఉంది.